

తలమడుగు ఆసుపత్రిలో రిజిష్టర్లను పరిశీలిస్తున్న జిల్లా అధికారి

ఇమ్మ్యునైజేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

తలమడుగు, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇమ్మ్యునైజేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ వైసీ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం తలమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులకు అవసరం ఉన్న వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాలని తెలిపారు. శిశువు జన్మించిన తర్వాత క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు సబ్ సెంటర్లలో కూడా ఇమ్మ్యునైజేషన్ కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ప్రసూతి మాత్రం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాథమిక ఆసుపత్రిలోనే చేయించాలని సిబ్బందికి తెలిపారు. ప్రతినెలా ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని? అడిగి తెలుసుకున్నారు. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్లను పరిశీలించారు. రోగులు ఎంతమంది వస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారని అడిగారు. 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కనుక నైట్‌లో ఎవరు విధులు నిర్వహిస్తున్నారు అని సిబ్బందిని వివరాలు అడిగారు. విధులు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు ఇందులో ఫార్మసిస్ట్ అధికారి శైలజ గౌడ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చోడలో మాట్లాడుతున్న సోయం బాపురావు

కార్యకర్తల అభిప్రాయ సేకరణతోనే డీసీసీ ఎన్నిక

● నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

ఇచ్చోడ, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం చేపట్టినట్లు అన్నారు. ఇచ్చోడ మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఆదిలాబాద్ జిల్లా అబ్జర్వర్ కర్ణాటక ఎమ్మెల్యే అజయ్‌సింగ్ ఆధ్వర్యంలో బుధవారం పార్టీ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకే జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి ఎన్నిక ఉంటుందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన అభ్యర్థులకే అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రాజ్‌గోండ్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపురావ్, ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రాథోడ్ బాపురావ్, వేణుగోపాలచారి, బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, గజేందర్, తదితరులు పాల్గొన్నారు.

● డీసీసీ అధ్యక్ష పదవికి బోరంచు దరఖాస్తు



దరఖాస్తు చేసుకుంటున్న బోరంచు శ్రీకాంత్‌రెడ్డి

ఆదిలాబాద్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియపై చేపట్టనున్న అభిప్రాయ సేకరణకి వచ్చిన ఏఐసీసీ పరిశీలకులు, కర్ణాటక రాష్ట్ర జేవర్గి ఎమ్మెల్యే అజయ్‌సింగ్‌ని మర్యాద పూర్వకంగా కలిసి డీసీసీ అధ్యక్ష నియమకానికి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి దరఖాస్తును సమర్పించారు. రైతుబిడ్డగా క్షేత్రస్థాయి నుంచి ప్రజల కష్టాలు తెలిసిన వాడిగా 2001 నుంచి పార్టీ కోసం విశేషంగా పాటు పడుతూ మాజీ మంత్రి రామచంద్రారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా విధేయతతో పని చేయడం జరిగిందన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటున్న తనకు పదవి కట్టబడితే జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింతగా పటిష్టం చేయడానికి కృషి చేస్తానని, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మరింతగా ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా పని చేస్తానని అన్నారు. రాబోయే ఎన్నికలలో గెలుపు కోసం కష్టపడుతామని తెలిపారు.



'డీసీసీ'కి.. పోటాపోటీ

కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి రావడంతో డీసీసీ పదవికి ఫుల్ డిమాండ్ ఏర్పడుతోంది. డీసీసీ ఎంపిక కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ప్రత్యేక అబ్జర్వర్‌ను నియమించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను అంచనా వేస్తోంది. జిల్లాలో రెండు రోజుల పాటు ఏఐసీసీ పరిశీలకుడు అజయ్‌సింగ్ బృందం పర్యటించింది. ఆశావహ నేతల నుంచి దరఖాస్తులను స్వీకరించి అభిప్రాయాలను సేకరించారు.

- **జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పీఠం కోసం నేతల దరఖాస్తులు**
- **ఏఐసీసీకి పంపేది మాత్రం ముగ్గురి పేర్లే..**
- **ఐదేళ్ల సీనియార్టీ లింకుతో పలువురు నేతల తర్జన భర్జన**
- **నేతల ఏకాభిప్రాయం కోసం అధిష్ఠానం ముమ్మర ప్రయత్నాలు**
- **పార్టీ పదవులపై ధీమా వ్యక్తం చేస్తున్న సీనియర్ నేతలు**

ఆదిలాబాద్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): జిల్లా కాంగ్రెస్ పార్టీ పదవి కోసం నేతలు పోటాపోటీగా దరఖాస్తులు చేశారు. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల నుంచి సుమారుగా 30వరకు దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తుంది. స్థానిక ఎన్నికలు వాయిదా పడడంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టిని సారించింది. త్వరలోనే ఎన్నికలు రావడం ఖాయమని తేలిపోవడంతో డీసీసీ పదవికి భలే డిమాండ్ ఏర్పడుతుంది. జిల్లాలో గత మూడేళ్లుగా ఖాళీగానే కనిపిస్తున్న డీసీసీ కోసం పలువురు నేతలు ముమ్మర ప్రయత్నాలు మొదలు పెట్టారు.

ఆ ముగ్గురు ఎవరు?

కాంగ్రెస్ నేతల నుంచి దరఖాస్తులను స్వీకరించిన ఏఐసీసీ పరిశీలకుల బృందం వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఏఐసీసీకి ఫైనల్‌గా ముగ్గురు నేతల పేర్లను పంపించే అవకాశం కనిపిస్తుంది. దీంతో ఆ ముగ్గురు నేతలు ఎవరన్నది ప్రస్తుతం పార్టీలో హాట్‌టాపిక్‌గా మారింది. మొదటి నుంచి పెద్మ బొజ్జు, కంది శ్రీనివాస్‌రెడ్డి, సోయం బాపురావు, బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, గోక గణేష్‌రెడ్డి పేర్లే ప్రధానంగా వినిపిస్తున్నాయి. అయితే డీసీసీ కోసం చాలా మంది నేతలు దరఖాస్తు చేసుకోవడం గందరగోళ పరిస్థితులకు దారి తీస్తుంది. ఆర్థికంగా ప్రజాబలం, పలుకుబడి ఉన్న నేతలకే పార్టీ పగ్గాలను అప్పగించే అవకాశం కనిపిస్తుంది. అంతర్గతంగా ముఖ్యనేతల అభిప్రాయాలను కూడా సేకరించే అవకాశం ఉంది. ఆ తర్వాతనే ముగ్గురు నేతల పేర్లు ఫైనల్ చేసి ఏఐసీసీకి పంపనున్నట్లు తెలుస్తుంది.

సీనియార్టీతో మెలిక

డీసీసీ ఎంపిక కోసం సీనియార్టీని కూడా పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. కనీసం

(తరువాయి 8వ పేజీలో.....)

జోడు పదవులకు నో ఛాన్స్

డీసీసీ పదవి కోసం కొంత మంది ప్రజాప్రతినిధులు ఇప్పటికే పార్టీ పదవుల్లో కొనసాగుతున్న నేతలు కూడా దరఖాస్తు చేసుకున్నారు. అయితే జోడు పదవులకు పార్టీలో ఛాన్స్ లేదంటూ టీపీసీసీ ప్రకటించడంతో నేతలు కొంత సైలెంట్ అవుతున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే, ఎంపీ, నియోజక వర్గ ఇన్‌చార్జీలు, పలు నామినేట్ పదవుల్లో కొనసాగుతున్న వారికి అవకాశం ఉండదని తెలుస్తుంది. అలాగే ప్రజాప్రతినిధుల బంధువులు, కుటుంబ సభ్యులకు చోటు లేదని పార్టీ వర్గాల ద్వారా వినిపిస్తుంది. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పార్టీ నిబంధనలు కొంత ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. పార్టీ అధిష్ఠానం సీనియార్టీ, జోడు పదవులను పరిగణలోకి తీసుకుంటే పార్టీ లో సమర్థవంతమైన నాయకత్వం ఉండదంటున్నారు. అన్ని రకాలుగా పార్టీ బాధ్యతలను భుజాన వేసుకుని ముందుకు నడిపించే నేతకే పార్టీ పగ్గాలు అప్పగిస్తే జిల్లాలో పార్టీ పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.





గుంజలలో మనబోతును అధికారులకు అప్పగిస్తున్న భీంరావు

మనబోతు అధికారులకు అప్పగింత

భీంపూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): తన చేనులో కనిపించిన మనబోతు పిల్లను ఆ గిరిజన రైతు ఇంటికి తీసుకువెళ్లి పసిపాపల సంరక్షించారు. ఆ తరువాత అధికారులకు అప్పగించారు. భీంపూర్ మండలం గుంజల గ్రామానికి చెందిన మాడావి భీమ్ రావు అనే గిరిజన రైతు రెండు రోజుల క్రితం చేనులో పనులు చేస్తుండగా మనబోతు పిల్ల కనిపించింది. ఆయన మనబోతు పిల్ల గురించి ఆలోచించి ఇంటికి తీసుకువెళ్లి రెండు రోజులు శ్రద్ధగా సంరక్షించాడు. పసి పాపకు ఉంచినట్లు పాలు పట్టారు. అయితే నిరక్షరాస్యుడైన గిరిజన రైతుకు అవగాహన లేకపోవడంతో ఇంటి వద్దనే సంరక్షించే ప్రయత్నం చేశాడు. ఈ విషయం అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని ఉప సర్పంచ్ వినోద్ చెప్పాడు. దీంతో సమాచారం అందించారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అహ్మద్ ఖాన్, బీట్ ఆఫీసర్ సాయి సంబంధి షౌకత్‌లు గ్రామానికి వచ్చారు. రైతు భీమ్‌రావు మనుబోతు పిల్లను అధికారులకు అప్పజెప్పారు. ఈ రైతును అధికారులు, గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు సీడం అశోక్, తుకారాం, బండు, సుధం, తదితరులు ఉన్నారు.

ఆక్సిజన్ అందకనే గుండెపోటు

● డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్

ఆదిలాబాద్(ఆదిలాబాద్ టౌన్), అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): మారుతున్న జీవన విధానాలు, చెడు వ్యసనాల కారణంగా రక్త ప్రసరణ ఆగిపోవడం, ఆక్సిజన్ అందకపోవడంతో గుండెపోటు వస్తుందని డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. బుధవారం రైల్వే స్టేషన్‌లో వైద్య ఆరోగ్య శాఖ, రిమ్స్ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఎలాంటి సందర్భాల్లో సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చు? ఎలా చేయాలి? ఎంత సమయం పాటు చేయాలి? అనే అంశాలను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మారుతున్న జీవిన విధానంతో గుండెపోట్లు ఎక్కువగా వస్తున్నాయన్నారు. హార్ట్ ఎటాక్ వచ్చిన 10మందిలో ఒకరు మాత్రమే ఆస్పత్రికి వెళ్తున్న క్రమంలో బతుకుతున్నారన్నారు. వారికి సరైన సమయంలో సీపీఆర్ చేయడంతో పదిలో ఐదుగురిని కాపాడొచ్చని తెలిపారు. సీపీఆర్ చేయడానికి వైద్యులు కావాల్సిన అవసరం లేదని, దీనిపై అవగాహన వస్తే సామాన్యులు, చిన్నారులు కూడా చేయొచ్చన్నారు. అవగాహన పెంచుకొని ఇతరులకు కూడా తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, జిల్లా మలేరియా అధికారి మెట్పల్లి శ్రీధర్, డాక్టర్ బండారి నరేందర్ పాల్గొన్నారు.

● సీపీఆర్‌పై అవగాహన అవసరం

నార్నూర్: ప్రతీఒక్కరు సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ కె.మనోహర్ అన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ద్వారా ప్రాణాలు కాపాడుకోవచ్చన్నారు. ప్రజల్లో ప్రాణ రక్షణ పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు, హెచ్‌ఈఓ నాందేవ్, పీహెచ్‌ఎన్ సుశీల, హెల్త్ సూపర్ వైజర్ చౌహాన్ చరణ్ దాస్, సతవ్వా, గణేష్ కుమారి, ఫార్మసిస్ట్ విలాస్, ఎల్‌టీ రవీందర్, ఎంఎల్‌హెచ్‌పీలు, స్టాఫ్ నర్సులు, ఏఎన్‌ఎం, తదితరులున్నారు.

సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తేవాలి

● కలెక్టర్ రాజర్షి షా ● కలెక్టరేట్‌లో బెస్ట్ అవైలబుల్ స్కూల్ యజమానులతో సమీక్షా సమావేశం ● పాల్గొన్న జిల్లా అధికారులు



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో పాల్గొన్న స్కూల్ యజమానులు

ఆదిలాబాద్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ యజమానులతో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్‌లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ట్రైనీ కలెక్టర్ సలోనిలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏడు విద్యా సంస్థల్లో 1123 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చదువుతున్నారని అన్నారు. సి.రాంరెడ్డి మెమోరియల్ హైస్కూల్, రవీంద్రనగర్, కృష్ణవేణి హైస్కూల్ మావల, న్యూప్రగతిశీలత విద్యాలయం ఈఎం, ఆదిలాబాద్, సరస్వతి ప్రదమైన విద్యాలయం, శ్రీపూలాజీ బాబా స్కూల్, ఉట్నూర్, ఎస్‌టీ పాల్స్ హైస్కూల్ ఉట్నూర్, ప్రగతిశీలత పాఠశాల ఇచ్చోడలో మొత్తం 1123 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నారని అన్నారు. విద్యార్థులను తక్షణమే పాఠశాలల్లో చేర్చుకోవాలని సంబంధిత యజమానులకు సూచించారు. ఏమైన సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, అలాగే విద్యార్థులను, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేయవద్దని తెలిపారు. విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం మధ్యలో ఉన్నారని, వారిభవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెరుగైన ఫలితాలు వచ్చేలా విద్యను అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా మూడేళ్ల నుంచి బకాయిలు రావడం లేదని, ఇబ్బందులు పడుతున్నామని ఆయా విద్యాసంస్థలు యాజమాన్యాలు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. త్వరలో ప్రభుత్వం 40 శాతం బకాయిలు విడుదల చేశామని, మిగితా మార్చిలోగా విడుదల చేస్తారన్నారు. యాజమాన్యాల సమస్యలు, పెండింగ్ బకాయిలు ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. దీంతో యజమానులు అంగీకరించి విద్యార్థులను అనుమతిస్తామన్నారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సునీత, అంబాజి, ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో ప్రారంభమైన ఫిజియోథెరపి సేవలు

ఉట్నూర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని గంగన్నపేట ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలోని భవిత విలీన విద్య వనరుల కేంద్రంలో ఫిజియోథెరపి సేవలు ప్రారంభించడం జరిగిందని మండల విలీన విద్య వనరుల సమన్వయకర్త ఆత్రం అర్జున్ తెలిపారు. మండలంలోని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లిదండ్రులు ఈ ఫిజియో తెరపి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపి డాక్టర్ బి.సాకేత్‌రెడ్డి మరియు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఇచ్చోడ, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): పాడి రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి గోవింద్ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని అడేగామ(బి) గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలను వేశారు. గురువారం గుబ్బా తండా గ్రామాల్లో టీకాలను వేయనున్నట్లు తెలిపారు. గ్రామ పాడిరైతులు పశువులకు తప్పకుండా టీకాలను వేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది సంధ్య, చంద్రశేఖర్, రమేష్, పాడిరైతులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందూర్ దాదిరావు

కొలమాలో కొమురం భీం వర్ధంతి

నార్నూర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): గాదిగూడ మండలంలోని కొలమా గ్రామంలో బుధవారం కొమురం భీం 85వ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందూర్ దాదిరావు ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్ జంగల్ జమిన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన గోండు వీరుడు కొమురం భీం అన్నారు. ఆదివాసీ హక్కులు, స్వయంపరిపాలన కోసం సాయుధ పోరాటం చేసిన గొప్ప నాయకుడన్నారు. 1940 అక్టోబరు 13న ఆయన వీరమరణం పొందారన్నారు. కొమురం భీం త్యాగం నేటికి ఆదివాసీలకు స్ఫూర్తినిస్తోందని, భీంను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంబ్లే భగ్‌వంత్, ఎస్‌సీ సమాజ్ జిల్లా అధ్యక్షులు పెందూర్ సంతోష్, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పెందూర్ మధు, ఆదివాసీ విద్యార్థి సంఘం మండలాధ్యక్షుడు కుమ్రం శంకర్, గ్రామ పెద్దలు జుగ్నక్ మరు, దేవరి, గ్రామ పటేల్ జుగ్నక్ సంతోష్, కుమ్ర ప్రభాకర్, మాజీ సర్పంచ్ కుమ్రం సత్యపాల్, కోహెచేడ భీంరావ్, సిడాం దేవు పాల్గొన్నారు.

రద్దయిన బస్సులను పునరుద్ధరించండి

బోథ్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఈనెల మొదటి నుంచి ఆదిలాబాద్ డిపో అధికారులు రెండు ఆర్టీసీ బస్సులను రద్దు చేశారు. అద్దెకు తీసుకున్న బస్సుల ఒప్పంద సమయం ముగిసి పోవడంతో బస్సుల రవాణా నిలిచి పోయినట్లు తెలిసింది. దీంతో బోథ్‌కు రావాల్సిన రెండు బస్సులను రద్దు చేశారు. ఉదయం పూట ఏడుగంటల 45 నిమిషాలకు, 10గంటలకు, 12గంటల 15 నిమిషాలకు, మూడు గంటల45 నిమిషాలకు, రాత్రి 7గంటలకు నడపవల్సిన ట్రిప్పులు రద్దయ్యాయి. ఆర్టీసీ అధికారులు రద్దయిన బస్సుల స్థానంలో నూతనంగా బస్సులను తిరిగి నడిపించే ఏర్పాట్లు చేయాలని ఈ ప్రాంత ప్రయాణికులు కోరుతున్నారు.

అటవీ సంపదను కాపాడాలి : కో ఆర్డినేటర్

బోథ్, అక్టోబరు15 (ఆంధ్రజ్యోతి): అటవీ సంపదను కాపాడడం మనందరి బాధ్యతగా తీసుకోవాలని, అంతేకాకుండా ప్రజలను ఈ విషయంలో చైతన్యం చేయాలని హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ నార్త్ తెలంగాణ కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకట్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో సొసైటీ బ్యాడ్జీలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఎన్నో ఎంతో విలువైన అటవీ సంపద కలిగి ఉందన్నారు. అడవిని కాపాడాల్సిన బాధ్యతతో పాటు అటవీ సంపదను కాపాడేందుకు ప్రతీఒక్కరు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా నీటి వనరుల సంరక్షణపై దృష్టి సారించాలన్నారు. సొసైటీ ద్వారా గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్‌తో పాటు అటవీ శాఖ అధికారి ప్రణయ్, పలువురు సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



బ్యాడ్జిలను ప్రదర్శిస్తున్న ఎంపీడీవో, అటవీ శాఖ అధికారులు



భగవాన్‌పూర్ దండారి సంబరాల్లో పాల్గొన్న ఎస్పీ అఖిల్ మహాజన్, ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి

ఆదివాసీ యువత విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి

● భగవాన్‌పూర్‌లో ఎస్పీ అఖిల్ మహాజన్ ● ఆదివాసీ గిరిజన గూడెల్లో కొనసాగుతున్న దండారి ఉత్సవాలు

భీంపూర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ చరిత్ర గొప్పదని, ఆదివాసీ యువత విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. భీంపూర్ మండలం భగవాన్‌పూర్‌లో బుధవారం నిర్వహించిన దండారి సంబరాల్లో ఎస్పీతో పాటు డీఎస్పీ జీవన్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఆదివాసీలతో కలిసి ఎస్పీ, పోలీస్‌లు దండారి ఆడారు. అధికారులను ఆదివాసీ పెద్దలు డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలు మంత్రాలు తంత్రాలు చేసే బాబాలను నమ్మవద్దని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామాల ప్రజలు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. గంజాయి, అక్రమ మద్యం, పేకాట లాంటి వాటి గురించి పోలీసులకు సమాచారం అందించాలని పలు సూచనలు, సలహాలు అందజేశారు. తర్వాత ఎస్పీ సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివాసీలతో సహా అందరూ దీపావళి పండుగను ఆనందంగా ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సీఐ శ్రవణ్ ,భీంపూర్ ఎస్సై విక్రమ్, బీజేపీ మండల అధ్యక్షుడు అంకం అశోక్, యువరాజ్ ఆయా గ్రామాల ఆదివాసీ పెద్దలు పాల్గొన్నారు.

ఉట్నూర్: ఉట్నూర్ ఏజెన్సీలోని గిరిజన గ్రామాలలో దీపావళి గుస్సాడి దండారి వేడుకలు ఊపందుకుంటున్నాయి. మండలంలోని శంభుమత్తడి గూడలో బుధవారం గ్రామ పటేళ్ల లచ్చుపటేల్, సిడాం సోనేరావు పటేల్ ఇంటి ఆవరణలో భోగి పండుగ నిర్వహించారు. తమ ఆరాధ్య దైవం ఎత్మాసూర్‌ను కొలిచే పండుగగా ఆదివాసీ గిరిజనులు గుస్సాడి దండారి సంబరాలను నిర్వహించుకుంటున్నారు. కాగా, దండేపల్లి మండలం గుడిరేవు వద్ద జరిగే దండారి జాతరకు వెళ్లి దైవ దర్శనాలు చేసుకోవడం జరుగుతుందని తచ్చుపటేల్, సోనేరావుపటేల్‌లు వివరించారు. భోగి పూజ కార్యక్రమాలకు మాజీ ఎంపీపీ పంద్రజైవంత్‌రావు హాజరయ్యారు.

ఇచ్చోడ: ఇచ్చోడ మండలంలోని ముక్రా(బి) గ్రామపంచాయితీ పరిధిలోని రఘుగూడ, మాన్కూగూడ గ్రామాలలో బుధవారం గుస్సాడీ దండారి సంబురాలు ప్రారంభమయ్యాయి. దండారి ఉత్సవాలకు శ్రీకారం చుట్టిన గిరిజనులు గుస్సాడీ వేషధారణ చేశారు. గుస్సాడీలను అందంగా అలంకరించి ఆదివాసీల సంప్రదాయ ప్రత్యేక నృత్యాలతో ఆకట్టుకున్నారు.

బోథ్: దండారి ఉత్సవాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని రాజుగోండు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు పంద్రం శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్ని గూడెలలో గుస్సాడి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటారన్నారు. ఈ ఉత్సవాలకు ప్రభుత్వం ప్రతీ సంవత్సరం అందించిన విధంగానే.. ఈ యేడాది కూడా దండారి చెక్కులను పండుగకు ముందే అందించాలన్నారు.



శంభుమత్తడి గూడలో గుస్సాడి పరికరాలకు పూజలు చేస్తున్న దృశ్యం



రఘుగూడలో గుస్సాడీ టోపీలకు ప్రత్యేక పూజలు చేస్తూ..


మాట్లాడుతున్న డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి

రణదివ్యనగర్‌లో కార్డెన్ సెర్చ్

- 60 బైక్‌లు, 32 ఆటోలు, 2 ట్రాక్టర్స్ స్వాధీనం
- ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి

ఆదిలాబాద్(ఆదిలాబాద్ రూరల్), అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ పట్టణంలోని రణదివ్యనగర్‌లో కార్డెన్ సెర్చ్ నిర్వహించామని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 5 గంటల నుంచి వంద మంది సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్‌ను నిర్వహించి సరైన ధ్రువపత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు, 31 ఆటోలు, రెండు ట్రాక్టర్స్ తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నార్కోటిక్ డాగ్ రోమా సహాయంతో గంజాయి కోసం తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 16 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఆ తర్వాత స్థానిక ప్రజలతో మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఇదివరకే నమోదైన రౌడీషీట్లు, సస్పెక్ట్ షీట్లను పరిశీలించడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అంతేకాకుండా రాత్రి సమయాల్లో అనవసరంగా తిరగరాదని, ఈవిటీజింగ్, మహిళలను వేధించడం లాంటి వాటికి యువత దూరంగా ఉండాలని, గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదన్నారు. కార్యక్రమంలో సీఐలు బి.సునీల్ కుమార్, కె.నాగరాజు, కె.ఫణిదర్, కర్ర స్వామి, ఎస్సైలు వి విష్ణువర్ధన్, డి రాధిక, మహేందర్, రాకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

దినసరి ఉద్యోగులను తొలగించడం సరైనది కాదు : బీజేపీ

ఉట్నూర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేస్తున్న దినసరి ఉద్యోగులను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం సరైనది కాదని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్‌రాథోడ్ ఆరోపించారు. గత 35 రోజులుగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ధర్నాలు చేసి ఐటీడీఏ ముందు 72 గంటల నిరసన ధర్నా చేపడుతున్న దినసరి ఉద్యోగులకు బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రితేష్ రాథోడ్ మాట్లాడుతూ నాలుగో తరగతి ఉద్యోగులకు మద్దతు ప్రకటించారు. ప్రజాస్వామ్యంలో ప్రతీఒక్కరు తన నిరసన చేసుకునే హక్కు ఉందని ఉట్నూర్ ఐటీడీఏ పీఓ 220 మంది ఉద్యోగులను తొలగించడం చాలా దారుణం అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల న్యాయమైన కోరికలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపాల్సిన బాధ్యత పీఓ ఐటీడీఏ పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఉట్నూర్ మండల అధ్యక్షుడు బింగి వెంకటేశ్, రాష్ట్ర మహిళ మోర్చ మెంబర్ జాదవ్‌సుమన్‌బాయి, జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, రాథోడ్ శేషారావు, సాడిగే రాజేశ్వర్, ఉస్క మొల్ల దేవిదాస్, పొన్నంజగన్‌పటేల్, కిషన్ పాటిల్, కనక విజయ్, జాదవ్ రవి, మహాత్మే మహేందర్, తదితరులు పాల్గొన్నారు.


దీక్షకు మద్దతు తెలుపుతున్న బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్

సమ్మెలో ఉన్న సిబ్బంది విధులకు హాజరుకండి

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా

ఉట్నూర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): గిరిజన విద్యార్థుల సంక్షేమం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సమ్మెలో ఉన్న సిబ్బంది విధులకు హాజరు కావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా బుధవారం ఒక ప్రకటనలో కోరారు. గిరిజన సంక్షేమ వసతి గృహాలలో పార్ట్ టైం, దినసరి వేతనంతో పని చేసున్న 220 మంది సమ్మెలో పాల్గొన్న నేపథ్యంలో వారి 3నెలల వేతనాన్ని వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. దసరా సెలవుల అనంతరం ఈనెల 4న పాఠశాలలు పున: ప్రారంభం అయినందున సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంతో విద్యార్థులకు వంట, పరిశుభ్రత, విద్యార్థుల సంక్షేమ దృష్ట్యా తాత్కాలికంగా బయట వ్యక్తులు పని చేయడం జరుగుతుందని తెలిపారు.

- ఐటీడీఏ ముట్టడికి దినసరి ఉద్యోగుల యత్నం

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చర్యలు నిరసిస్తూ బుధవారం దినసరి ఉద్యోగులు ఔట్ సోర్సింగ్ ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి పూనుకుంటున్నారని తెలిసి పోలీసులు భారీగా మోహరించారు. గత 35 రోజులుగా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో పని చేస్తున్న దినసరి ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ధర్నాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉట్నూర్ ఐటీడీఏ ముందు 72గంటల నిరసన దీక్ష చేపట్టాలని భావించాక ఉద్యోగులు సోమవారం నుంచి ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ముందు నిరసన దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐటీడీఏ


వర్షంలో ఆందోళన చేస్తున్న దినసరి ఉద్యోగులు

ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న 220 మంది దినసరి ఉద్యోగులను తొలగిస్తున్నట్లు మంగళవారం సర్క్యులర్ జారీ చేశారు. దీంతో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దినసరి ఉద్యోగులు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఐటీడీఏ ముట్టడి నిర్వహించి భారీ నిరసన తెలపాలని భావించడంతో ఉదయం నుంచి పోలీసులు మోహరించారు. ఉట్నూర్, నార్నూర్ పోలీసు సర్కిల్‌ల పరిధిలో ఉన్న పోలీసులు భారీ సంఖ్యలో వాహనాలలో ఐటీడీఏకు చేరుకుని ఉట్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మనవి ప్రసాద్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టారు. ఇందులో సీఐటీయూ ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల అధ్యక్షులు ఆశన్న, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పేదలకు ఇళ్లు

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): కేంద్రం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లలేని పేదలకు సొంతింటి కలను నేరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వ వాటాతో ఇండ్లను మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే పాయలశంకర్ అన్నారు. బుధవారం మహాలక్ష్మి వాడలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటు ఇళ్ల నిర్మాణాలను చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కింద పేదలకు ఇండ్లను అందిస్తున్నానన్నారు. దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల 50లక్షల ఇళ్ల నిర్మాణాలే లక్ష్యంగా కేంద్రం ముందుకు సాగుతుందన్నారు. చిట్ట చివరి వరసలో పేదోడికి ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. పదేళ్ల క్రితం పేదలకు కావాల్సిన ఇళ్లను ఇస్తామని కేంద్రం చెప్పినా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ వాటాతో ప్రధానమంత్రి అవాస్‌యోజన కింద ఇళ్లను అందిస్తున్నామన్నారు. దాదాపు 1400 మంది నుంచి 1500 ఇళ్ల మంజూరు చేసుకుని 1200 ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఇల్లు మంజూరి ఇంకా ప్రారంభంకానీ వాటి పై అధికారులు లబ్దిదారులకు అవగాహన కల్పించి పనులను ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ ఏఈ నజీర్, బీజేపీ నాయకులు మహేందర్, లాలామున్నా, జోగురవి, బీమ్‌సేన్‌రెడ్డి, రాకేష్, స్వప్నిల్, ఆకాష్, కేశవ్, విశాల్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

- ప్రతీ విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

ఆదిలాబాద్(జైనథ్): సమాజంలో ఆధునిక సాంకేతికతను దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయలశంకర్ అన్నారు. బుధవారం జైనథ్ మండలంలోని ఆడగ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆశఫర్ ఎడ్యుకేషన్ సహాకారంతో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.1.80 లక్షల విలువ చేసే స్మార్ట్ కంప్యూటర్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే పాయలశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఇందులో ఎంఈవో జి.శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం గుణవంత్, ఏకలవ్య ఫౌండేషన్ కోశాధికారి సతీష్‌దేశ్ పాండే, ప్రోగ్రాం మేనేజర్ ప్రశాంత్, ట్రస్టీలు దిగంబర్, రాంరెడ్డి, నాయకులు లాలామున్నా, తదితరులు పాల్గొన్నారు.

సాదాబైనామా దరఖాస్తుల పరిశీలన

తలమడుగు, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): పకడ్బందీగా సాదా బైనామాల దరఖాస్తుల పరిశీల కార్యక్రమ చేపడుతున్నామని గ్రామ రెవెన్యూ అధికారి లింగన్న తెలిపారు. బుధవారం మండలంలోని సాయిలింగి గ్రామంలో గల సాదాబైనామా దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా లింగన్న మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తహసీల్దార్ రాజమోహన్ ఆదేశాలతో గతంలో సాదాబైనామా కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వివిధ అంశాలపై ఆయన పలు సూచనలు, సలహాలు చేశారు. ఇందులో పంచాయతీ సెక్రెటరీ నిర్మల, అజయ్ వర్ధన్ రెడ్డి, గ్రామ పెద్దలు తోట వెంకటేష్, జంగాల పోచన్న, రాగి రామకృష్ణన్, కారోబారి వినోద్, తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారుడికి నోటీసులు జారీ చేస్తున్న రెవెన్యూ అధికారి లింగన్న

‘డీసీసీ’కి.. పోటాపోటీ

(7వ పేజీ తరువాయి...)

ఐదేళ్ల పాటు పార్టీలో పని చేసిన వారికే ప్రాధాన్యత ఉం టుందని టీపీసీసీ ప్రకటించింది. దీంతో కొంత మంది నేతలు తర్జన భర్జన పడుతున్నారు. ప్రస్తుతం పార్టీలో కొనసాగుతున్న ముఖ్యనేతలంతా రెండు, మూడు ఏళ్ల క్రితమే కాంగ్రెస్‌లో చేరారు. దీంతో సీనియర్, జూనియర్ అనే వాదన కొత్తగా తెరపైకి వస్తుంది. ఐదేళ్ల సీనియార్టినే ప్రామాణికంగా తీసుకుంటే ముఖ్యనేతలంతా పోటీ నుంచి తప్పుకునే అవకాశం ఉంటుంది. ఇదేజరిగితే గోక గణేష్ రెడ్డి, బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, నరేష్ జాదవ్, మరికొంత మంది సీనియర్ నేతల మధ్యనే ప్రధాన పోటీ ఉంటుంది. తాజాగా టీపీసీసీ చేసిన ప్రకటనతో సీనియర్ నేతల్లో కొంత ధీమా కనిపిస్తుం ది. అయితే కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో చివరి వరకు చెప్పలేని పరిస్థితులు ఉంటాయని ఆ పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుంది.

రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

బజార్‌హత్నూర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): పంట దిగుబడుడి రాక మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగేపు బొర్రన్న కోరారు. మండల కేంద్రంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న పైడిపల్లి విలాస్ కుటుంబాన్ని ఆయన బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రైతు వివరాలను, కుటుంబ యోగ క్షేమలు, స్థితిగతులను నమోదు చేసుకున్నారు. పంట దిగుబడి రాలేదనే మనస్తాపంతో రైతు విలాస్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. జీవో 194 ప్రకారం రూ.ఆరు లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కుటుంబ సభ్యులకు నెలకు రూ.ఐదు వేల పింఛన్ అందించాలన్నారు. రైతులు క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోవద్దన్నారు. వారితో రైతులు ఉత్తం, శంకర్, ప్రమోద్, తదితరులు ఉన్నారు.

అనుమతులు లేకుండా దుకాణాల ఏర్పాటు!

నార్నూర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేసేవారు ప్రభుత్వ అధికారులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. కానీ నార్నూర్, గాదిగూడ మండలాల్లో దీనికి విరుద్ధంగా టపాకాయల షాపులను ఏర్పాటు చేసి దర్జాగా అమ్ముతున్నారు. బహిరంగంగా ఇలా టపాకాయలు అమ్మినా.. అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఏదైనా సంఘటనలు ఏర్పడితే దీనికి బాధ్యులు ఎవరంటూ స్థానిక ప్రజలు చర్చిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీరిపై కఠిన చర్యలు తీసుకొని, గ్రామ సరిహద్దులో ఈ దుకాణాలు ఏర్పాటు చేయాలని, అనుమతులు లేని వాటిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి మండలాల ప్రజలు ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

ఆదిలాబాద్(ఆదిలాబాద్ టౌన్), అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కలీం అన్నారు. బుధవారం మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని విద్యానగర్‌లో స్థానిక యువకులు ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కలీం మాట్లాడుతూ.. దేశం కోసం అనేక సేవలు చేసిన మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాం సాదారణ జీవితం గడిపారన్నారు. ఆయన సేవలకు గాను భారతరత్న కూడా వచ్చిందన్నారు. ఇందులో విద్యానగర్, ఖుర్షాపూర్ మాజీ కౌన్సిలర్లు కలల శ్రీనివాస్, ప్రకాష్, ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు నజీర్, రోహిత్, బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి సయ్యద్ సాజిదోద్దిన్, జమియల్ ఉల్మాఏ హింద్ పట్టణ అధ్యక్షుడు హాఫీజ్ మహ్మద్ అమీర్ ఖాన్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: కలాం ఆదర్శప్రాయుడని, ఆయన జీవితం తెరిచిన పుస్తకం వంటిదని సోనాల మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణ చైతన్య పేర్కొన్నారు. బుధవారం పాఠశాలలో అబ్దుల్‌కలాం జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్రపతిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు సాహసోపేతమైన ఉన్నారు. అంతరిక్ష పరిశోధన సంస్థలు పని చేసిన ఈయన భారతదేశ సౌర అంతరిక్ష కార్యక్రమం సైనికక్తి పని అభివృద్ధిలో ఎంతగానో కృషి చేశారన్నారు. 1998లో ప్రోగ్రాం టూ అను పరీక్ష ఎంతో కీలకమైంది అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నిర్మూలన టీకాలు వేయించండి

- కలెక్టర్ అభిలాష అభినవ్
- వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత టీకాల కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... అక్టోబరు 15వ తేదీ నుంచి నెల రోజులపాటు జిల్లాలోని అన్ని మండలాల్లో గాలికుంటు వ్యాధి నిర్మూలన టీకాల కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పశువులకు ఉచితంగా టీకాలు వేసి వ్యాధి వ్యాప్తిని అరికట్టడం ద్వారా పశువుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతిగ్రామంలో ప్రత్యేక పశువైద్య బృందాలు ఏర్పాటు చేసి ఇంటింటికి తిరిగి పశువులకు టీకాలు అందించాలని, కార్యక్రమం ఎక్కడా లోటుపాట్లకు తావు లేకుండా సమన్వయంతో అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులు, పశుయజమానులు కార్యక్రమానికి చురుకుగా సహకరించాలని, టీకాలు వేయించుకోవడంలో నిర్లక్ష్యం వహించరాదని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి రాజేశ్వర్, సహాయ పశు వైద్యాధికారి బాలిక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

కడెంలో గాలికుంటు నివారణ టీకాలు వేసిన పశువైద్యాధికారి

కడెం : మండలంలోని పెద్దూర్ గ్రామంలో బుధవారం ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని కడెం మండల పశువైద్యాధికారి డాక్టర్ సౌందరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువైద్య సిబ్బంది వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌందర్య మాట్లాడుతూ... నెల రోజుల పాటు కడెం మండలంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం నిర్వహించడం జరుగుతుందని, కావునా ప్రతి గ్రామ రైతులు తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జేవీవో జే. రాజేశ్వర్, ఎల్ఎస్ఏలు విజయ, హరీష్, గోపాల మిత్ర సిబ్బంది బి. రమేష్, రాజేశ్వర్, మదన్, మల్లేష్, రైతులు పాల్గొన్నారు.

పశువులకు గాలి కుంటు టీకాలు

దస్తురాబాద్ : మండలంలోని దేవునిగూడెం గ్రామంలో బుధవారం పశువులకు ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ... ప్రతి పశువుకు సమయానుసారంగా టీకాలు వేయించడం ద్వారా వ్యాధి ప్రబలకుండా కాపాడవచ్చని తెలిపారు. పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థికాభివృద్ధికి మూల స్తంభమని పేర్కొన్నారు. ప్రతి రైతు తన పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. పశువుల సంరక్షణ, శుభ్రత చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. గాలి కుంటు వ్యాధి నివారణకు ఈ టీకా చాలా ప్రభావంతమని, పశువులను ఈ వ్యాధి నుంచి రక్షించేందుకు ఇది కీలకమని తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ దేవిదాస్, సిబ్బంది పాల్గొన్నారు.


పెద్దూర్‌లో పశువులకు టీకాలు వేస్తున్న డాక్టర్ సౌందర్య

జీవనజ్యోతి పథకం కింద సహాయం


సహాయం అందజేస్తున్న మేనేజర్

భైంసా రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మహాగాం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నవీన్ జీవన జ్యోతి పథకం కింద హఠాత్తుగా మరణించిన ఖాతాదారుడు దేవికర్ నాగన్నకు పది లక్షల రూపాయలు, అదేవిధంగా బ్యాగడి గణపతి, కారాగిరి విఠల్, బ్యాటరీ రాజన్న ఖాతాదారులకు జీవన జ్యోతి పథకం కింద వారి కుటుంబాలకు రెండు లక్షల రూపాయలు గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నవీన్, విలాస్, అభిలాష్ మరణించిన వారి కుటుంబాలకు అందించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అప్పాల రాకేష్, బ్యాంక్ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయండి

- ఎంపీడీవో రమాకాంత్


ఇందిరమ్మ ఇంటిని పరిశీలిస్తున్న ఎంపీడీవో రమాకాంత్ నాయకులు

ఖానాపూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తిచేయాలని ఖానాపూర్ ఎంపీడీవో రమాకాంత్ అన్నారు. బుధవారం మండలంలోని రాజుర గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణంలో జాప్యం చేయవద్దని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షించాలన్నారు. ఆయన వెంట ఏఎంసీ డైరెక్టర్ నారాయణ రెడ్డి, నాయకులు సిహెచ్. రవీందర్, నిమ్మా నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఫరీద్, కార్యదర్శి రాణి, తదితరులున్నారు.

ప్రవీణ్ కుమార్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ముథోల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో గల ఫ్యూచర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్‌కు లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ టీచర్ అవార్డు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును ప్రదానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవార్డును హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.


అవార్డు అందుకుంటున్న ప్రవీణ్‌కుమార్

కంజర్‌లో విగ్రహాల చోరీ


కంజర్ గ్రామంలోని ఆలయం


ఆలయం బయట ఉన్న విగ్రహాలు

లక్ష్మణచాంద, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కంజర్ గ్రామంలో గల మహాలక్ష్మి, ముత్యాలమ్మ ఆలయాల్లో మంగళవారం అర్థరాత్రి విగ్రహాల చోరీ సంఘటన బుధవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీనివాస్ సంఘటన స్థలానికి వెళ్లి క్లూస్ టీంతో దర్యాప్తు చేపట్టారు. అపహరించిన విగ్రహాలు ఆలయ సమీపంలో విసిరి వేయగా వాటిని తీసుకొచ్చి భద్రపరిచారు. అపహరించిన విగ్రహాల విషయంలో గ్రామస్థులు ఆందోళన చెందారు. అలాగే ఆలయాల్లో క్షుద్ర పూజలు జరిగినట్లు గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు నల్ల లక్ష్మారెడ్డి ఇతర గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులతో చర్చించి ఎస్సై శ్రీనివాస్ శాంత పరిచారు. కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో స్థానికులు మోహన్ రెడ్డి, వీడీసీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం జయంతి


డిగ్రీ కళాశాలలో పాల్గొన్న విద్యార్థులు

నిర్మల్ రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని ఈద్గాం చౌరస్తా వద్ద ఏపీజే అబ్దుల్ కలాం ఎడ్యుకేషనల్, వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ అజారుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశానికి నిస్వార్థ సేవ చేశారని, క్షిపణి వ్యవస్థను అభివృద్ధి చేశారని, పట్టణంలోని ఈద్గాం చౌరస్తా వద్ద ఏపీజే అబ్దుల్ కలాం కాంస్య విగ్రహంతో పాటు మిసైల్ నమూనాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఇంతియాజ్ అహ్మద్, మహమ్మద్ అబ్దుల్ మసూద్, షేక్ ఖలీల్, రైసుద్దీన్, అబ్దుల్ వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

ముథోల్ : మండల కేంద్రమైన ముథోల్‌లోని రబీంద్ర ఉన్నత పాఠశాల, అక్షర, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఆయన సేవలను వివరించారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించారు.

డ్రగ్స్‌పై అవగాహన


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

లోకేశ్వరం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పుస్పూర్‌లో డ్రగ్స్ దుష్ప్రభావాలపై బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇంపాక్ట్ ట్రైనర్, మోటివేషన్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్, ప్రసిద్ధ గాయకుడు తోట లక్ష్మణ్ విద్యార్థులకు డ్రగ్స్ మానవ జీవితంపై చూపే వినాశకర ప్రభావాల గురించి సవివరంగా వివరించారు. ప్రేరణాత్మక ఉదాహరణలు, హృదయస్పర్శి పాటలతో కార్యక్రమం విద్యార్థులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.... వాడేకర్ లక్ష్మణ్ తన తొలి విద్యార్థి అన్నారు. ఈ రోజు గురువుగా తాను గర్వపడుతున్నానని తెలిపారు. ఈ సందర్భంగా చంద్రప్రకాష్ గౌడ్ రిటైర్మెంట్‌ను పురస్కరించుకొని, వాడేకర్ లక్ష్మణ్ తన గురువుకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు నరేందర్, టీచర్ నాగన్న, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మాజీ శాసనసభ్యుడికి నివాళి

నిర్మల్ రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మాజీ శాసన సభ్యులు గుండ మల్లేష్ 5వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు విలాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉండి ప్రజల కోసం నిర్విరామంగా పనిచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్, కార్యవర్గ సభ్యులు ఎస్ఎన్ రెడ్డి, జావిద్, అనంతరావు, భాస్కర్ గౌడ్, నారాయణ గౌడ్, రాజన్న పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థికి సాయం

నర్సాపూర్(జి), అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : 1992వ సంవత్సరంలో జిల్లా పరిషత్ పాఠశాలలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల బృందం తమ బాల్యస్నేహితురాలు న్యాకపు లక్ష్మికి అండగా నిలిచింది. తోటి విద్యార్థిని న్యాకపు లక్ష్మి పరిస్థితిని తెలుసుకున్న మిత్రులు రూ. 5,000ల నగదుతో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను లక్ష్మికి అందజేశారు.

విద్యుత్ తీగలకు అల్లుకున్న తీగల తొలగింపు



తీగలను తొలగించిన విద్యుత్ సిబ్బంది

నేరడిగొండ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): అల్లుకున్న నిర్లక్ష్యం పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్షిక 'ఆంధ్రజ్యోతి'లో మంగళవారం ప్రచురితమవడంతో బుధవారం విద్యుత్‌శాఖ సంబంధిత సిబ్బంది స్తంభానికి అల్లుకున్న తీగలను తొలగించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని విద్యుత్ ఏఈ నాగేంద్ర ప్రసాద్ అన్నారు. అల్లుకున్న తీగలను అధికారులు తొలగించడంతో ఆయా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

శ్మశాన వాటికలో జేసీబీ..


శ్మశాన వాటికలో దిగబడిన జేసీబీ

బోథ్,అక్టోబరు15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శ్మశాన వాటికలో అంత్యక్రియలు జరిపేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భారీ వర్షాల వల్ల శ్మశాన వాటికలో నీరు నిలిచిపోవడంతో లోపలికి వెళ్లేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బుధవారం దహన సంస్కరణ ప్రాంతంలో కార్యక్రమాల నిర్వహించేందుకు వీలులేని విధంగా ఉన్న బురద తొలగించేందుకు జేసీబీని తీసుకొస్తే జేసీబీ బురదలో ఇరుక్కు పోయింది.మరో జేసీ వాహనాన్ని తీసుకువచ్చి కూరుకుపోయిన జేసీబీని బయటకు లాగారు. ఏది ఏమైనా అంత్యక్రియలు నిర్వహించడం కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు శ్మశాన వాటికలో వసతులు కల్పించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

బీసీ కాలనీలో గోరింటాకు వేడుక


పొచ్చెరలో గోరింటాకు పెట్టుకుంటున్న మహిళలు

బోథ్,అక్టోబరు15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన బీసీ కాలనీ మహిళలు బుధవారం గోరింటాకు వేడుక పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన దాదాపు25 మంది ఒకే వేదిక పైకి వచ్చి గోరింటాకు పెట్టుకొని స్నేహాభావాన్ని వ్యక్త పరుచుకున్నారు. అనంతరం గాజులు వేసుకుని వన భోజనాలు గావించారు. స్నేహాభావం పెరగడంతో పాటు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒకరోజు గడపాలన్న ఉద్దేశంతో కార్యక్రమాలను జరుపుకుంటున్నామని మహిళలు పేర్కొన్నారు.

భారీగా కురిసిన పొగమంచు


కురుస్తున్న పొగమంచు

బోథ్, అక్టోబరు15 (ఆంధ్రజ్యోతి):మండలంలో బుధవారం భారీగా పొగమంచు కురిసింది. దీంతో ఉదయం పూట రోడ్లపై ప్రయాణించే వాహనచోదకులు ఇబ్బందులకు గురయ్యారు. అంతేకాక పొగమంచు వల్ల పంటలకు నష్టం సంభవించే అస్కారం ఉందని రైతులు వాపోతున్నారు. పొగమంచు వల్ల పూత కాతదశలో ఉన్న పత్తి పంటకు నష్టం సంభవించే అస్కారం ఉందని రైతులు వాపోతున్నారు. మొన్నటి వరకు తీవ్రమైన వర్షాలతో నష్టపోయిన రైతులు పొగమంచు మరింత నష్ట పరిచే అస్కారం ఉందని వాపోతున్నారు.

ఉట్నూర్‌లో వర్షం


రోడ్డు పై నిలిచిన వర్షం నీళ్లు

ఉట్నూర్, అక్టోబరు15 (ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ మండల కేంద్రంలో కేవలం 40 నిమిషాల పాటు కురిసిన భారీ వర్షానికి రోడ్డుపై వర్షపు నీరు నిలిచి పోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం బుధవారం కురిసింది. ఉట్నూర్ అంబేద్కర్ చౌరస్తా నుంచి ఆదిలాబాద్ వెళ్లే ప్రధాన రహదారిపై జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సమీపంలో లోలెవెల్ రోడ్డు ఉండడంతో వర్షాలు పడినప్పుడల్లా వాహనాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు భవనాల శాఖ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా దశాబ్దాలుగా ఈ రోడ్డు లోలెవల్ గానే ఉండిపోయింది. లోలెవల్ రోడ్డు ఉన్న ప్రాంతంలో పైపులు వేసి వంతెన నిర్మించాల్సిన అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో ప్రజలకు వర్షం పడినప్పుడల్లా ఇబ్బందులు తప్పడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని, గ్రామస్థులు కోరుతున్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

» విద్యార్థులు ఎదిగే ప్రతి మెట్టులో గురువు పాత్ర : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

» కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కీడలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి : ఎమ్మెల్యే పాయల్


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే పాయలశంకర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్

ఉట్నూర్, అక్టోబరు15 (ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో, క్రీడా పాఠశాలల్లో చదువుకుంటున్న గిరిజన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న క్రీడా మైదానంలో ఉట్నూర్ డివిజన్ స్థాయి గిరిజన క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం అర్చరీతో బాణం వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, చదువుతో పాటు క్రీడల్లో ఉత్సాహంగా ఉంటూ జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి కోరెడ్డి పార్థసారథి, ఏటీడీవో సదానందం, ఏఎంసీ వైస్ చైర్మన్ జయవంత్‌రావు, మరుసుకోల తిరుపతి, ఫిజికల్ డైరెక్టర్ హేమంత్‌నాయక్, జాదవ్ మధుసూదన్, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడి కలలు నిజమవుతున్నాయని జీవితంలో ఇళ్లు కట్టుకోవడం ఇంటి యజమానికి ఒక కల అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాంప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ జైవంత్‌రావు, జిల్లా ఆర్టీఏ సభ్యులు దూట రాజశేఖర్, నాయకులు చంద్రయ్య, ఇక్బాల్, దాసండ్ల ప్రభాకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదోడి సొంతింటి కల నేరవేరుతున్న వేళ

మండలంలోని ఘన్పూర్‌లో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేయడంతో పాటు నిర్మాణంలో ఉన్న మొదటి పేజ్ ఇందిరమ్మ ఇండ్ల పనులను ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మబొజ్జుపటేల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఘన్పూర్ గ్రామంలో 45 ఇండ్లకు మంజూరు పత్రాలు లబ్ధిదారులను అందజేశారు.

ప్రభుత్వాలు క్రీడలకు ప్రాధాన్యం

ఆదిలాబాద్:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ప్రాధాన్యతనిస్తున్నాయని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. బుధవారం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఆదిలాబాద్ డివిజన్‌పై గిరిజన క్రీడోత్సవాల్లో ఆయన పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పాయలశంకర్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు.. ఇం దులో బీజేపీ నాయకులు లాలా మున్నా, ఏటీడీవో నిహారిక, డీవై ఎస్‌వో జక్కులశ్రీనివాస్, కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జాబడే రాష్ట్రపాల్, అరుణ దీక్ష అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజేష్,పేటఅసోసియేషన్‌కోశాధికారి శ్రీనివాస్, పీడీలు తదితరులు పాల్గొన్నారు.

అధునాతన పద్ధతిలో పులిగణన

● కవ్వాల్ టైగర్ రిజర్వ్ బయాలజిస్ట్ ఎల్లం

● ఖానాపూర్‌లో నిర్మల్ జిల్లా అటవీ శాఖ సిబ్బందికి శిక్షణ


ఖానాపూర్ అడవుల్లో అధికారులకు శిక్షణ కల్పిస్తున్న దృశ్యం

ఖానాపూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి):అధునాతన పద్ధతిలో 2026 పులిగణన నిర్వహించనున్నట్లు కవ్వాల్ టైగర్ రిజర్వ్ బయాలజిస్ట్ ఎల్లం తెలిపారు. బుధవారం ఖానాపూర్‌లోని ఓఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నిర్మల్ జిల్లాలోని అటవీశాఖ అధికారులకు ఎల్లం పులిగణనపై శిక్షణ కల్పించారు. అనంతరం ఫీల్డ్‌విజిట్‌లో భాగంగా ఖానాపూర్ శివారులోని మస్కాపూర్ అర్బన్ పార్క్‌లో గల అడవుల్లో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఎకోలాజికల్ మొబైల్ యాప్‌లో జంతు గణన నమోదుపై వివరాలు తెలిపారు. ఈ శిక్షణ శిబిరానికి నిర్మల్ జిల్లాలోని 150 మంది అటవీశాఖ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.ఈశిక్షణ శిబిరాన్ని డీఎఫ్‌వో నాగిని భాను సందర్శించారు. ఈకార్యక్రమంలో ఖానాపూర్ ఎఫ్‌డీవో శివకుమార్, ఎఫ్‌ఆర్‌వో కిరణ్ కుమార్ సహ నిర్మల్ జిల్లాలోని పలువురు ఎఫ్‌ఆర్‌వోలు,డీఆర్‌వోలు, ఎఫ్ఎస్‌వోలు, ఎఫ్‌బీవోలు ఉన్నారు.

నేటి నుంచి మూడు రోజులపాటు ఖానాపూర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేత

ఖానాపూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో నేటి నుంచి ఈ నెల 18వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ రాంసింగ్ తెలిపారు. ఈమేరకు బుధవారం సాయంత్రం ఆయన ఓప్రకటన విడుదల చేశారు.ఖానాపూర్ బస్టాండ్ ప్రాంతంలోని ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్‌లకు సంబంధించి ఆధునీకరణ పనులు నిర్వహిస్తున్న సందర్భంగా గురు, శుక్ర, శనివారం మూడు రోజుల పాటు పట్టణంలోని బస్టాండ్ ఏరియా, ఏఎంకే ఫంక్షన్ హాల్ ఏరియా, టవర్స్ కాలనీ, తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. పట్టణ ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

నగదు రహిత లావాదేవీలపై శిక్షణ


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏపీఎం అరుణ

నిర్మల్‌రూరల్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో స్వశక్తి సంఘాల మహిళలకు బుధవారం నగదు రహిత లావా దేవీలపై శిక్షణ కార్యక్రమం ఇచ్చినట్లు ఏపీఎం అరుణ తెలిపారు. ఈ మాట్లాడుతూ..నగదు రహిత లావాదేవీల వల్ల పారదర్శకత ఉంటుందని ప్రతి ఒక్క డిజిటల్ విధానాన్ని నేర్చుకోవాలని సూచించారు. సీఆర్పీలు దీపిక, అరుణ, శ్రీనివాస్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో వీవోఏ సుజాత, మాజీ సర్పంచ్ నవాత్ మలవ్వ, మహిళా సంఘం నాయకురాలు , అన్ని సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన

జిల్లాకేంద్రంలోని ప్రసూతి ఆసుపత్రిలోని ఐసీటీసీ ఆధ్వర్యంలో హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.హెచ్ఐవీపై అవగాహన పెం చుకొని అప్రమత్తంగా ఉండాలని ఏపీఎంఅరుణ,ఐసీటీసీ కౌన్సిలర్ ఎల్లేష్ అన్నారు.

బాలిక కుటుంబానికి ఆర్థిక సాయం

బోథ్,అక్టోబరు15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పిప్పల్‌ధరి గ్రామానికి చెందిన ఆరో తరగతి బాలిక మృతి చెందడంతో బుధవారం కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది కలిసి మృతురాలి తల్లిదండ్రులకు రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వనిత మాట్లాడుతూ పేదరికంలో ఉన్న విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక చేయూతనివ్వాలని ఉద్దేశంతో తమ పాఠశాల సిబ్బంది నిర్ణయించి ఆర్థిక సాయం అందజేశాం అన్నారు. కుటుంబీకులు ఆందోళన చెందవద్దని మృతి చెందిన బాలిక హాస్టల్లో ఉండి ఉంటే సరైన వైద్యం మనదేదని వారు పేర్కొన్నారు. విద్యార్థిని పట్ల సంతాపం వ్యక్త పరిచారు.

మండలంలో పోషక మాసం

భీంపూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం భీంపూర్‌లో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలతో కలిసి పోషణ మాసం ప్రారంభించారు. గర్భిణులకు ఇవ్వాల్సిన సూచనల గురించి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోపాల కృష్ణరెడ్డి, వైద్య సిబ్బంది జ్ఞానేశ్వర్, రోహిదాస్, అంగన్‌వాడీలు సుజాత,ప్రియ, వెంకటమ్మ, సుజాత,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యలను పరిష్కరించాలి : ఎస్పీ జానకి షర్మిల

» పోలీసింగ్‌లో మహిళా మైలురాయి - బ్లూ కోర్టు, డయల్ 100కి సత్వర ప్రతి స్పందన

» సైబర్ నేరాలపై పాఠశాలల్లో చైతన్య స్ఫూర్తి నింపిన నారీశక్తి


డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తున్న మహిళా పోలీసులు


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నిర్మల్‌రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పోలీస్ శాఖ చేపడుతున్న ప్రతి బుధవారం నారీశక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీస్ సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో పెట్రోలింగ్ డ్యూటీతో పాటు వచ్చిన డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి బాధితుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. వీటితో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి పిల్లలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, మద్యం తాగి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు. విలేజ్ పోలీసింగ్‌లో భాగంగా మహిళా సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతీ గ్రామాల్లో తిరుగుతూ కల్తీ కల్లు, గంజాయి వాడకం, అక్రమ రవాణాపై ప్రజలకు చైతన్యం కల్పించారు. అనంతరం నారీశక్తులు వాహన తనిఖీలు చేసి, డ్రంగ్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ నారీశక్తి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఆది కర్మయోగి అభియాన్‌తో గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు


ప్రమాణం చేస్తున్న బిబిరా గ్రామస్థులు

ఉట్నూర్,అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి):ఆదికర్మయోగి అభియాన్ కార్యక్రమంతో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలురూపొందించడం జరుగుతుందని దీంతో గ్రామాలు అభివృద్ధి చెందే అస్కారం ఉందని ఎంపీడీవో రమేష్ పేర్కొన్నారు.బుధవారం మండలంలోని నిగిని బాబెర నక్కలవాడ, పాట్నాపూర్, కరత్వాత, అందూర్, నాగపూర్, కంటేగాం గ్రామాల్లో అధికారం యోగి కార్యక్రమంపై సమావేశాలు నిర్వహించి చేపట్టబోయే కార్యక్రమాలను ఎంపీడీవో వివరించారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం గిరిజన గ్రామాల ప్రాంతాల అభివృద్ధికి చేపట్టబోయే మౌలిక వసతుల గురించి ప్రణాళికలు సిద్ధం చేశారు. కార్యక్రమాలు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

టీకాలతో వ్యాధులను అరికట్టవచ్చు


పల్లిబిలో టీకాలను వేస్తున్న పశువైద్యాధికారి


రాజురాలో గాలికుంటు టీకాలు వేస్తున్న రాథోడ్

బోథ్/తలమడుగు/నేరడిగొండఅక్టోబరు15(ఆంధ్రజ్యోతి):గాలికుంటువ్యాధి నివారణకు ముందస్తుగా పశువులకు టీకాలు వేయించాలని వాంకిడి పశువైద్య అధికారి సుశీల్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మం డలంలోని కౌట(బి) గ్రామంలో గాలికుంటువ్యాధి నివారణకు పశువులకు ముందస్తు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం వచ్చే నెల 14 వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, సిబ్బంది లచ్చన్న, రమేష్, బాలు, రాజేశ్, బీరయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.పశువులకు సోకే వ్యాధులను అరికట్టేందుకు తప్పనిసరిగా పశువులన్నింటికీ గాలికుంటు టీకాలు వేయించుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ లావణ్య కోరారు. బుధవారం మండలంలోని పల్లిబి, పల్లికె గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలికాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి సోకే అవకాశం ఉన్నందున ముందస్తుగా వ్యాధులను అరికట్టేందుకు రాష్ట్రప్రభుత్వం జిల్లా అధికారులు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. ఇందులో పశువైద్య సిబ్బంది గ్రామస్థులు, రైతు లు తదితరులు పాల్గొన్నారు. నేరడిగొండలో ఉచిత గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి రాథోడ్ జీవన్ అన్నారు. బుధవారం మండలంలోని రాజురా గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జాదవ్ గణేష్. వసంత్ రావ్. సోరాజీ. వెంకన్న ఉన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు గిరిజన విద్యార్థులు


ఎంపికైన గిరిజన విద్యార్థులు

నిర్మల్‌రూరల్,అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలుర విద్యార్థులు ఈ నెల 16, 17,18 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని జిల్లా క్రీడల అధికారి రమేష్ తెలిపారు. తొమ్మిదో తరగతి చదువుతున్న కృష్ణ, ఎనిమిదోతరగతి చదువుతున్న సికిందర్, పదో తరగతి చదువుతున్న విష్ణు ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థుల ఎంపికపట్ల డీటీడీ వో అంబాజీ, పాఠశాల హెచ్ఎం శైలజ, పాఠశాల సిబ్బంది అభినందించారు.

రాష్ట్రస్థాయిలో నిలిచేలా ప్రతిభ చూపాలి


జాతర్లలోని స్పోర్ట్స్ స్కూల్‌లో వాలీబాల్ పోటీలో విద్యార్థులు

బజార్ హత్నూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఆటల్లో మంచి ప్రతిభ కనబర్చి డివిజన్‌స్థాయి ఎంపికతో రాష్ట్రస్థాయిలోరాణించాలని బోథ్‌ఏటీడీవో అమిత్ అన్నారు. మండల పరిధిలో గల జాతర్లలోని క్రీడాపాఠశాలలో బుధవారం జరిగిన ఆయా క్రీడాపోటీల ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్న మాట్లాడారు. క్రీడా స్ఫూర్తితో, నిష్పక్షపాతంగా ఎంపిక జరగాలని పార్డీ(బి) ప్రధానోపాధ్యాయులు చందన్ సూచించారు. కాగా ఈ ఎంపిక కార్యక్రమానికి 14 ఆశ్రమ పాఠశాలల బాలబాలికలు హాజరై తమ ప్రతిభను చూపారు. ఉదయం నుంచి ఈ ఎంపిక పోటీలు ప్రశాంత వాతావరణంలో జరుగగా, ఎంపికైన విద్యార్థులు నవంబర్‌లో ఉట్నూర్‌లో జరిగే జోనల్‌క్రీడాల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉత్తం, కిషన్‌రెడ్డి, గంగారం, అంబురావ్ స్వర్ణలత, కృష్ణారావు, కోచ్ సాహల్, హతిరాం, కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కుబీర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఛాత గ్రామ శివారులో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కుంటాల మండలం లింబా(బి) గ్రామానికి చెందిన కృష్ణ(41) అనే వ్యక్తి మృతి చెందినట్లు కుబీర్ ఎస్సై కృష్ణరెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లింబా(బి) గ్రామం నుంచి ఛాత వైపు ద్విచక్ర వాహనంపై వస్తూ.. రోడ్డు ప్రమాదానికి గురైయ్యాడు. రైతులు రోడ్డుపై తమ పంట దిగుబడులను ఆరబెట్టి బండరాళ్లు రోడ్డుపై పెట్టడంతో ప్రమాదం జరిగినట్లు పేర్కొన్నారు. రోడ్డుపై సోయాలను ఆరబెట్టిన రైతుపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు


గాయాలపాలైన వ్యక్తి

నేరడిగొండ,అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): బైక్‌ను బైక్ ఢీకొన్న ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.మండలంలోని మాదాపూర్ గ్రామ సమీపంలో ఇచ్చోడా మండలం జోగిపేట్ గ్రామానికి చెందిన షేక్‌నసీర్, షేక్ ముజేహిద్ వాగ్దరి నుంచి బైక్ పై వెంకటాపూర్ వైపుకు వెళ్తూ మాదాపూర్ గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న తర్లం గ్రామానికి చెందిన కుమార్ వాహనాన్ని తప్పించబోయిఢీ కొనడడంతో అదుపు తప్పి బోల్తా పడడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108లో ఆసు పత్రికి తరలించారు. అతివేగం అజాగ్రత్త వలననే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

పిచ్చుకలు చేరాయి



చుట్టూ చల్లగాలి, పిచ్చుకల కిచ కిచ రాగాలు పల్లె వాకిట్లో కనిపించే దృశ్యాలు మనసుకు ఎంతో ఆహ్లాదాన్ని పంచుతాయి. పిచ్చుకలు జీవ వైవిధ్యానికి ప్రతీక. పిచ్చుకలు బాగా కనిపిస్తున్నాయంటే పరిసరాల్లో నీటి వనరులు బాగున్నట్లుగా శాస్త్రీయ పరంగా ఓ అంచనాగా చెబుతారు. అలాంటి కిచకిచ రాగాలతో పిచ్చుకలు గుంపులు గుంపులుగా ఒక్క తాటికి చేరిన దృశ్యం చూడ ముచ్చటగా కనిపిస్తుంది. బుధవారం ఉదయం బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని ముత్యం పేటకాలనీలో ఉన్న సబ్‌స్టేషన్ విద్యుత్ వైర్లపై వేల సంఖ్యలో పిచ్చుకలు చేరాయి. విద్యుత్ వైర్లపై కిలోమీటరు వరకు వరుసగా కోర్చున్న పిచ్చుకలను స్థానికులు చూస్తుండి పోయారు.

● (బజార్‌హత్నూర్, ఆంధ్రజ్యోతి)

20 లోపు పంటల నమోదు పూర్తి చేసుకోవాలి

భైంసా, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ దిగుబడుల విక్రయ ప్రక్రియలోని సమస్యలను తొలగించుకునేందుకు గాను ప్రతీ రైతు ఈ నెల 20వ తేదీ లోగా పంటల నమోదును పూర్తిచేసుకోవాలని భైంసా ఆత్మకమిటీ చైర్మన్ సిద్ధంవార్ వివేక్ పేర్కొన్నారు. బుధవారం ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. పంట నమోదు చేసుకున్న రైతులు మాత్రమే అన్ని సంక్షేమ పథకాలకు అర్హులుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించే కనీస మద్ధతు ధరకు కొనుగోలు కేంద్రాల ద్వారా దిగుబడులను విక్రయించుకునేందుకు వీలుంటుందని వెల్లడించారు.



ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెంపునకు కృషి

● బీవీ రమణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, నిర్మల్

ప్ర : జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగయింది..?

జ: జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 8,600ల ఎకరాల్లో రైతులు ఆయిల్‌పామ్ తోటలను సాగు చేశారు.

ప్ర :ఎన్ని ఎకరాల్లో పంట దిగుబడి వస్తుంది..?

జ: ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 1,700ల ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట దిగుబడులు వస్తున్నాయి.

ప్ర : ఈ ఏడాది పంట విస్తీర్ణం టార్గెట్ ఎంత..?

జ: ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 4,500ల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటి వరకు దాదాపు 1,250 ఎకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలను నాటేందుకు రైతులు ముందుకు వచ్చారు. 500ల ఎకరాల్లో మొక్కలు నాటడం కూడా పూర్తయింది.

ప్ర : ప్రస్తుతం ఆయిల్‌పామ్ టన్ను ధర ఎంత ఉంది..?

జ: ఆయిల్ పామ్ టన్ను ధర ప్రస్తుతం 19,400లుగా ఉంది. ఈ ధరలు అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా మారుతూ ఉంటాయి.

ప్ర :ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు..?

జ: జిల్లాలో ఆయిల్‌పామ్ దిగుబడులు ప్రారంభమైన ప్రాంతాల్లో ఇప్పటికే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాం. ప్రస్తుతం 6 కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయి. అవసరమైతే వీటిసంఖ్యను పెంచేందుకు కూడా సిద్ధంగా ఉన్నాం.

ప్ర :ఆయిల్‌పామ్ రైతులకు మీరు ఇచ్చే సూచన..?

జ: జిల్లావ్యాప్తంగా రైతులు సాగు చేసిన తోటల్లో ప్రస్తుతం ఆయిల్ పామ్ పంట దిగుబడి కూడా ప్రారంభమైంది. రైతులు ఎవరు ఆయిల్‌పామ్ సాగుపై భయపడాల్సిన పనిలేదు. మిగతా రైతులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆయిల్‌పామ్ పంటను సాగుచేస్తే దీర్ఘకాలికంగా అధిక లాభాలు వస్తాయి. ఇటీవల జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసినప్పటికీ ఇతర పంటలు దెబ్బతిన్నాయి. కానీ ఆయిల్‌పామ్ పంటకు ఎలాంటి నష్టం జరగలేదు. ఇది అన్ని విధాలుగా రైతులకు లాభదాయకమైన పంట.

• నిర్మల్, ఆంధ్రజ్యోతి

పౌష్టికాహారమే పరమౌషధం



- పౌష్టికాహారలోప నివారణ కోసం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మెరుగైన సేవలు
- చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నిత్యం సంపూర్ణ భోజనం
- నేడు ప్రపంచ ఆహార దినోత్సవం

ఖానాపూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మనిషి తన మనుగడ సాధించేందుకు ఆహారం అత్యవసరమైంది. ఈ ఆహారం లభించక ఎందరో మంది ప్రపంచ వ్యాప్తంగా నిత్యం ఆహారం కోసం ఎక్కడోచోట అలమటిస్తూ ఉంటారు. ఇలాంటి ఆకలికేకలను తగ్గించడ మే లక్ష్యంగా ఐక్యరాజ్యసమితి 1945 అక్టోబరు 16వ తేదీన ఆహార వ్యవసాయక సంస్థను (ఎఫ్ఏవో) స్థాపించింది. దీనికి గుర్తుగా 1981 సంవత్సరం నుంచి ప్రతిఏడాది అక్టోబరు 16వ తేదీన ప్రపంచ ఆహార దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ దినోత్సవం రోజున ఆహార భద్రతకు సంబంధించిన ఒక్కో సందేశాన్ని ఇస్తున్నారు. భారతదేశంలో ఆహార భద్రత అనేది చాలా మంది నేరుగా చూస్తున్న ప్రధాన సమస్యల్లో ఒకటిగా చెబుతుంటారు. ప్రతి సామాన్యుడికి సైతం సరైన పౌష్టికాహారం అందించమే లక్ష్యంగా ఇటు ప్రభుత్వాలతో పాటు ఎందరో మంది స్వచ్ఛంద సంస్థల ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రు. మనిషి ఆరోగ్యంగా మనుగడ సాధించేందుకు పౌష్టికాహారమే పరమౌషధమని చెబుతున్నారు.



పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

ఆకలి కేకల నివారణలో అడుగులు ముందుకు.....

సమాజంలో ప్రతిఒక్కరికి పౌష్టికాహారం అందించాలని లక్ష్యంతో ప్రభుత్వాలు రోజురోజుకు ఎన్నో సంక్షేమ పథకాలను అందుబాటులోకి తెస్తున్నాయి. అందులో భాగంగా చదువుకునే ప్రతి విద్యార్థికి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, వసతి గృహాల నిర్వహణ, రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్వహిస్తూ చదువుకోవాలనుకునే ప్రతి విద్యార్థికి భోజనం సమస్య లేకుండా ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయి. అంతేకాకుండా సమాజంలో ఆహారం దొరకక ఆకలి తో అలమటించే వారికి చేయూతనందించేందుకు పలు ఆలయాల ద్వారా, స్వచ్ఛంద సంస్థల ద్వారా నిరుపేదలకు ఆహారాన్ని అందించేందుకు జిల్లా వ్యాప్తంగా పలు మండల కేంద్రాల్లో నిత్యం ఏదో ఒకచోట అన్నదానాలను నిర్వహిస్తున్నారు.

పోషకాహార లోప నివారణలో ఐసీడీఎస్ మెరుగైన సేవలు...

సమాజంలో ఆకలి కేకల నివారణలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్రను పోషిస్తున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు ఒక్కరోజు సంపూర్ణ భోజనం అందజేస్తున్నారు. ఇందుకుగాను ఒక్కొక్కరికి నిత్యం 150 గ్రాముల బియ్యం, 30 గ్రాముల పప్పు, 16 గ్రామాల నూనె, కోడి గుడ్డు, 50 గ్రాముల కూరగాయలు, 200 మిల్లీమీటర్ల పాలను అందజేస్తున్నా రు. అంగన్‌వాడీ కేంద్రాలలోనే నేరుగా వీటన్నింటిని వండి గర్భిణులు, బాలింతలలో పోషకాహర లో పాలు తలెత్తకుండా సంపూర్ణ భోజనాన్ని అందజేస్తున్నారు. మూడునుంచి ఆరు సంవత్సరాలలోపు పిల్లల కు ఆరోగ్యకరమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రతిఒక్కరికి 75 గ్రాముల బియ్యం, 15 గ్రాముల పప్పు, 5 గ్రాముల నూనె, కోడి గుడ్డు, 25 గ్రాముల కూరగాయలు, 20 గ్రాముల మురుకులను అందజేస్తూ అంగన్‌వాడీ కేంద్రాలలో స్వయంగా భోజనాలను వండి చిన్నారులకు అందజేస్తున్నారు. నాలుగు నెలల నుంచి మూడుసంవత్సరాల లోపు పిల్లలకు ప్రతినెల 2.5 కిలోల బాలామృతము, 16 కోడిగుడ్లను అందజేస్తున్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలకు బాలామృతం ప్లస్ ప్యాకెట్లను అందజేస్తున్నారు.

స్వల్ప మార్పులతో...

నిత్యం మనం తినే ఆహారంలో స్వల్ప మార్పులు చేసుకుంటే మరింత ఆరోగ్యానికి మేలు జరుగుతుంద ని నిపుణులు చెబుతున్నారు. ఆహారాన్ని వండే విధా నం, తినే విధానం, నిల్వచేసే పద్ధతుల్లో స్వల్ప మా ర్పులు చేసుకోవడం ద్వారా మనిషి ఆరోగ్యకరమైన భోజనాన్ని స్వీకరించాలని సూచిస్తున్నారు. నిత్యం తీసుకునే ఆహారంలో అన్ని సమపాలల్లో ఉండేలా చూసుకుంటే దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా ఆహారమే ఓ ఔషధంగా మారుతుందని చెబుతున్నా రు. అదుపు తప్పిన ఆహారపు అలవాట్లు మనిషిని రోగాల కుప్పగా మారుస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారికి బాలామృతం తినిపిస్తున్న టీచర్ (ఫైల్)

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

● కలెక్టర్ అభిలాష అభినవ్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ... వరి పంట కోతకు స్పందించి వివరాలపై అధికారులతో చర్చించారు. త్వరలోనే వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని తెలిపారు. ఎక్కడ కూడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా వరి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. గతంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు కలిగిన కేంద్రాల్లో మళ్లీ ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలని వివరించారు. తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు సరిగ్గా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలన్నారు. టార్పాలిన్‌లు, గన్ని సంచులు సరిపడినన్ని అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ఏజెన్సీలు సరిపడినంత మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. లారీలు, కూలీల కొరత తలెత్తకుండా చూడాలన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్‌కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, పౌర సరఫరాల అధికారి రాజేందర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుధాకర్, డీఆర్డీవో విజయ లక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్ పాల్గొన్నారు.

వైద్య కళాశాల నిర్మాణపనులు వేగవంతం చేయండి

నిర్మల్‌చైన్‌గేట్ : జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలలో ఆర్అండ్‌బీ పరిధిలో జరుగుతున్న అన్ని నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గల ఆర్అండ్‌బీ విభాగ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్యకళాశాల, నర్సింగ్ కళాశాలలో జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, ప్రతి విభాగానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పనులన్నీ నాణ్యవంతంగా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం 270 మంది విద్యార్థులకు వసతి కల్పించగల 154 గదుల బాలుర వసతి గృహం, అలాగే 362 మంది బాలికలకు వసతి కల్పించగల 200ల గదుల బాలికల వసతి గృహం నిర్మాణంలో ఉన్నాయని అధికారులు వివరించారు. సమావేశంలో ఆర్అండ్‌బీ ఇన్‌చార్జి ఈఈ నర్సయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన

● బాసర-భైంసా పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో బీఎస్‌కే ప్రతినిధుల వెల్లడి

● భైంసాలో సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

భైంసా, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలతో దెబ్బతిన్నపంటలకు నష్టపరిహారం అందించాలని, సోయాకొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో భారతీయ కిసాన్ సంఘ్ మంగళవారం ప్రారంభించిన బాసర-భైంసా పాదయాత్ర బుధవారం ముగిసింది. ఉదయం వేళలో ముథోల్ నుంచి భైంసా వరకు పాదయాత్రగా చేరుకున్న బీఎస్‌కే శ్రేణులు ఇక్కడి సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శనలు చేపట్టారు. కార్యాలయ ప్రవేశ మార్గంలో బైఠాయించి నినాదాలు చేపట్టారు. అనంతరం నష్టపరిహారం, సోయా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బీఎస్‌కే ప్రతినిధులు మాట్లాడుతూ దెబ్బతిన్న పంటల సర్వే పూర్తయినప్పటికీ కాలయాపన విధానాలను అవలంబిస్తూ పరిహారం అందించడం లేదని ఆరోపించారు. జాప్యపు విధానాలను అవలంభించకుండా భారీ వర్షాల మూలంగా దెబ్బతిన్న పంటలకు సత్వరమే నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇక



వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

అష్టకష్టాలను ఎదురీది సాగు చేసిన సోయా పంట దిగుబడులను కొనుగోలు చేసేందుకు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం మూలంగా రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వ్యాపారులు చెప్పిన ధరకే దిగుబడులను విక్రయించుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం

పెరుగుతున్న మద్యం దరఖాస్తులు

నిర్మల్ రూరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) :జిల్లాలోని 47 మద్యం దుకాణాలకు బుధవారం సాయంత్రం వరకు 42 దరఖాస్తులు వచ్చాయని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి అబ్దుల్ రజాక్ తెలిపారు. 01.12.2023 నుంచి 30.09.2025 వరకు గెజిట్ సీరియల్ నెంబర్ 1 నుంచి 47 వరకు (22) నెలల కాలంలో ప్రతి మద్యం షాపు ద్వారా జరిగిన క్రయ విక్రయాలు జిల్లా ఎక్సైజ్ కార్యాలయం నోటీస్ బోర్డులో పెట్టడం జరిగింది. అడిగిన వారికి సోషల్ మీడియా ద్వారా పూర్తి వివరాలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను జిల్లా కార్యాలయంలో ఉచితంగా ఇస్తామని తెలిపారు. దరఖాస్తులను అక్టోబరు 18వ తేదీ సాయంత్రం వరకు స్వీకరిస్తారు. అక్టోబరు 23న మద్యం దుకాణాల దరఖాస్తులను లాటరీ పద్ధతిలో డ్రా ద్వారా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక చేస్తారన్నారు. ప్రతిదరఖాస్తుకు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, మూడుకలర్ పాస్‌పోర్ట్ సైజ్‌ఫోటోలు జత చేయాలి. ప్రతి దరఖాస్తు వెంబడి రూ. 3,00,000ల దరఖాస్తు రుసుముగా నాన్ రిఫండబుల్ ఫీ చెల్లించాలి. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన వేయడానికి అవకాశం ఉంటుంది. ఒకరు ఎన్ని మద్యం దుకాణాలైనా దరఖాస్తులను వేయడానికి అవకాశం కల్పించారు.

బాధితులకు సత్వర న్యాయం చేయాలి

● ఎస్పీ డా.జానకీ షర్మిల



అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ, పక్కన అడిషనల్ ఎస్పీ

భైంసా, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): వివిధ చట్టపరమైన సమస్యలతో పోలీసుస్టేషన్‌కు వచ్చే బాధితులకు పోలీసు అధికారులు కాలయాపనకు తావులేకుండా సత్వరన్యాయం అందేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ డా.జానకీషర్మిల ఆదేశించారు. బుధవారం భైంసాలోని తన క్యాంపు కార్యాలయంలో గ్రీవేన్స్ డే సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా ఫిర్యాదులను సంబంధిత పోలీసుస్టేషన్ ఎస్ఐలకు వివరించి పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. ఇదే క్రమంలో గ్రీవెన్స్ డేలో భాగంగా ఇదివరకు స్వీకరించిన ఫిర్యాదులు,వాటిలో పరిష్కరించిన, పెండింగ్‌లోనున్న వాటిపై ఆయా పోలీసుస్టేషన్ల ఎస్ఐలతో సమీక్షించారు.పెండింగ్ లోనున్న ఫిర్యాదులను జాప్యపు విధానాలకు తావులేకుండా పరిష్కరించాలని తెలిపారు. భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్‌కుమార్, సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, పలు పోలీసు స్టేషన్ల ఎస్ఐలు పాల్గొన్నారు.

రైతు బీమా విచారణపై వివాదం!

నర్సాపూర్(జి), అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) మండలంలో సుమారు రూ. 5 లక్షల విలువైన రైతు బీమా నిధుల భారీ మోసం కేసులో, కలెక్టర్ అభిలాష అభినవ్ ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ కూర్పుపైనే వివాదం చెలరేగింది. సహజన్యాయ సూత్రాలు ఉల్లంఘించారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా విచారణ అధికారుల్లో ఒకరిగా జిల్లా వ్యవసాయ అధికారి (డీఏవో)ని నియమించడంపై మండల ప్రజలు, బాధితులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ విచారణ కమిషన్‌లో ఆర్డీవో రత్న కళ్యాణ (రెవెన్యూ)తో పాటు డీఏవో అంజి ప్రసాద్ (వ్యవసాయ శాఖ)ను నియమించారు. మోసానికి గురైన రైతు బీమా ఫైళ్లు (నామినీ, బ్యాంక్, భూమి వివరాల లోపాలతో) మొదటగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) నుంచి తిరస్కరణకు గురై మండల వ్యవసాయ అధికారి (ఏవో) కార్యాలయానికి వాపసు వచ్చాయి. నోడల్ అధికారి ప్రమేయం ఈ సమయంలో అప్పటి డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ (డీఎన్‌వో) ఈ పత్రాలను అక్రమంగా మళ్లీ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారనే తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి (డీఏవో) కార్యాలయంలోనే పని చేసే అధికారి. అంటే తన కింది ఉద్యోగిపై జరిగిన మోసాన్ని, పర్యవేక్షణ లోపాన్ని కప్పిపుచ్చుకునే అవకాశం డీఏవోకి ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. క్రమశిక్షణ విచారణల నియమం (టీఎస్, ఏపీ సీఎస్ (సీసీఏ) రూల్స్) ప్రకారం విచారణ నిష్పాక్షికంగా ఉండాలి. తన కేసులో తానే న్యాయమూర్తి కాకూడదు అనే ప్రాథమిక న్యాయసూత్రం ఇక్కడ ఉల్లంఘించబడుతోందని నిపుణులు అంటున్నారు. మండల వ్యవసాయ అధికారి (ఏవో), నోడల్ ఆఫీసర్ పర్యవేక్షణ వైఫల్యానికి డీఏవో కూడా జవాబుదారీ వహించాల్సి ఉంటుంది. అలాంటి అధికారిని విచారణ అధికారిగా నియమించడం, నిజాలు బయటపడకుండా అడ్డుకునే ప్రమాదం ఉందని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారు. పరిపాలన అధిపతిగా, కలెక్టర్‌కు ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే విస్తృత అధికారం ఉంది.

వనం వీడి జనంలోకి

● లొంగిపోయిన మావోయిస్టు ఇర్వి మోహన్ రెడ్డి



నిర్మల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీమెంబర్, టెక్నికల్ చీఫ్ ఇన్‌చార్జి ఇర్వి మోహన్ రెడ్డితో పాటు ఆయన భార్య సలాక ల సరోజన మహారాష్ట్రలో లొంగిపోయారు. లక్ష్మణచాంద మండలం కూచన్‌పల్లి గ్రామానికి చెందిన ఇర్విమోహన్ రెడ్డి అలియాస్ వివేక్, అలియాస్ భాస్కర్, అలియాస్ ఉమేష్ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ ఎదుట పార్టీ కేంద్రకమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌తో పాటు లొంగిపోయారు. మోహన్‌రెడ్డి 42 ఏళ్ల క్రితం అప్పటి పీపుల్స్‌వార్ పార్టీలో చేరి అడవిబాట పట్టాడు. ఆయన పీపు ల్స్ వార్‌లో అనేక కీలకబాధ్యతలు చేపట్టాడు. ఆయనకున్న టెక్నికల్ అనుభవం ఆధారంగా పార్టీటెక్ విభాగం ఇన్‌చార్జిగా నియమితుడయ్యాడు. మావోయిస్టు పార్టీలోనూ ఆయన టెక్నికల్ విభాగంలో కీలకపాత్ర పోషిస్తున్నాడు. ప్రస్తుతం దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్‌గా కూడా ఆయన కొనసాగుతున్నాడు. కాగా 42 ఏళ్ల క్రితం అజ్ఞాతంలోకి వెళ్లిన 63 ఏళ్ల మోహన్‌రెడ్డి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా తన గ్రామానికి రాలేదు. కాగా ఆయన మావోయిస్టు కేంద్ర కమిటీమెంబర్ మల్లోజుల వేణుగోపాలరావు అలియాస్ సోనుతో కలిసి బుధవారం మహారాష్ట్రలో అక్కడి సీఎం ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోయారు. ఇదిలా ఉండగా 2007లో జార్ఖండ్‌లో ఆయుధాల డెన్‌పై పోలీసులు దాడిచేసి ఆయనను అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆయన 2011లో విడుదలై మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి ఆయన జాడ ఇప్పటివరకు పోలీసులకు సైతం తెలియలేదు. ఎట్టకేలకు మోహన్‌రెడ్డి పోలీసులకు లొంగిపోవడంతో ఆయన అజ్ఞాత జీవిత నేపథ్యం ముగిసినట్టే అంటున్నారు.

సోలార్ విద్యుత్ పునరుద్ధరణ



ఎడ్లబండిలో తీసుకెళ్తున్న సోలార్‌బ్యాటరీలు

పెంబి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చాకిరేవు గ్రామంలో దాదా పు 15 కుటుంబాలు నివసిస్తుండడంతో నేటికీ గ్రామంలో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో గతంలో ఆహా యాజమాన్యం ద్వారా గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి, వీధి లైట్లతో పాటు ప్రతి ఇంటికి ఒక బల్బు కనెక్షన్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే రెండు నెలలుగా బ్యాటరీలు, ఇన్వర్టర్ దెబ్బతినడంతో గ్రామం చీకటిలో ఉండడంతో చాకిరేవు గ్రామస్థులు సమస్యను దొందారి గ్రామ పంచాయతీ అధికారి నరేందర్‌కు వినతిపత్రం అందజేయడంతో నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ దృష్టికి తీసుకెళ్లగా ఆమె వెంటనే స్పందించి లక్షా 20 వేల రూపాయలతో ఇన్వర్టర్, నాలుగు బ్యాటరీలు చాకిరేవు గ్రామానికి పంపించారు. దీంతో ఆ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామానికి వెళ్లాలంటే దొత్తివాగు దాటి వాహనాలు రాకపోవడంతో గ్రామ నాయకులు కలిసి ఎడ్ల బండిలో తరలించారు. కార్యక్రమంలో తొడసం శంభు, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నిర్మల్ కార్యదర్శి కే. విజయ్, పంచాయతీ అధికారి నరేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు కే. లక్ష్మణ్, కార్యదర్శి తుమ్రాన్ దత్తు, గ్రామ కమిటీ సభ్యులు కుమ్రం వసంత్, కోరం శభు, కే. మాణిక్ రావు, కోరం రైతు, చాహకటి జంగు బాపు, చాహకటి భీము పాల్గొన్నారు.

అటవీ సంపదను కాపాడాలి

మామడ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : చెట్లను నరికితే హంటర్‌డాగ్ ఇట్టనే పట్టేస్తుందని, అటవీ సంపదను కాపాడాలి దిమ్మదుర్తి రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు అన్నారు. బుధవారం దిమ్మదుర్తి గ్రామంలో అటవీ సంరక్షణపై ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెట్లు కొట్టడం, జంతువులను వేటాడడం, ఇసుక తీయడం లాంటి నేరాలకు పాల్పడ్డ నిందితులను పట్టుకోవడానికి హంటర్ డాగ్ ఏ విధంగా పని చేస్తుందో వివరించారు. అవగాహన సదస్సును దిమ్మదుర్తి గ్రామంలో రాజుర గ్రామంలో నిర్వహించారు. అటవీ నేరం జరిగిన ప్రాంతానికి హంటర్ డాగ్‌ను తీసుకెళ్లినట్టయితే అది నేరం చేసిన నిందితుడిని పట్టుకుంటుందన్నారు. అందరూ ఎలాంటి అటవీ నేరాలకు పాల్పడకుండా అటవీ అభివృద్ధిలో తమ సహాయాన్ని అందించాలని గ్రామస్థులకు కోరారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్వో శ్రీనివాస రావు, ఎఫ్ఎస్వో శ్రీనివాస్, అన్నపూర్ణ, జాఫర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఈనామ్ సర్వర్ మొరాయింపు

భైంసా, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మార్కెట్‌కమిటీల పరిధిలలో ఈనామ్‌సర్వర్ మొరాయింపుతో వ్యవసాయ దిగుబడుల కొనుగోళ్ల ప్రక్రియలో సమస్యలు తలెత్తుతున్నాయి. మూడు రోజులుగా సర్వర్ మొరాయింపుతో సమస్యలు అధికమయ్యాయి. బుధవారం భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీపరిధిలో సర్వర్ సమస్య తలెత్తగా అధికార, పాలకవర్గాలు బహిరంగ వేలం పాటల ద్వారా దిగుబడుల కొనుగోలు ప్రక్రియను నిర్వహించారు. ఉదయం వేళలో రైతన్నలు ఇక్కడి మార్కెట్ కమిటీకి దిగుబడులను తీసుకవచ్చిన సమయంలో పనిచేసిన ఈనామ్ సర్వర్ తదనంతరం మొరాయించింది. ఉదయం సర్వర్ పనిచేసిన సమయంలో ఇక్కడి మార్కెట్‌కు మొత్తం 545 మంది రైతులు తమ దిగుబడులను విక్రయించేందుకు గాను తీసుకవచ్చారు. సంబంధిత దిగుబడులకు రైతుల వారీగా లాట్ కేటాయింపులు జరిగాయి. కొనుగోలుదారులు దిగుబడుల నాణ్యతను పరిశీలించి ఆన్‌లైన్ విధానంలో ధరలను నమోదు చేసే సమయంలో సర్వర్ పనిచేయకుండా పోయింది. నిబంధనల ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు ఆన్‌లైన్ విధానంలో నమోదైన వివరాలను ఖరారు చేసి ప్రకటించాల్సి ఉంది. అయితే సర్వర్ మొరాయింపు కారణంగా ఆన్‌లైన్‌లో ధరల నమోదు ప్రక్రియ జరుగలేదు. దీంతో మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనంద్‌రావ్ పాటిల్, కార్యదర్శి కె.పూర్యలు రెండు రోజుల క్రితం ధర ఖరారు సకాలంలో జరుగక తలెత్తిన సమస్యలు, వివాదాలను పరిగణలోకి తీసుకొని పరిస్థితిని సమీక్షించారు. మూడు గంటలకు బహిరంగ వేలం ద్వారా దిగుబడుల కొనుగోళ్లను ప్రారంభించారు. చైర్మన్, కార్యదర్శి ఇరువురు కలిసి గ్రేయిన్ మార్కెట్ యార్డులో కలియ తిరిగి బహిరంగ వేలం పాటలు, తూకం వేసే ప్రక్రియలను పర్యవేక్షించారు.



గ్రేయిన్ మార్కెట్ యార్డులో కొనసాగుతున్న బహిరంగ వేలం